APTEL/ RNI /2025/65981

POLITICAL NEWS 9 (PN9TV)

NVR tv ప్రతి మాట జనం కోసం

NAMA BORADCASTING PVT. LTD.

# పొలిటికల్ పవర్

సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక

Cell : 7780443591, www.politicalpower.in,
e-mail : politicalpower2021@gmail.com

BHARAT TELUGU TV

సంపుటి : 4 | సంచిక : 213 | శుక్రవారం, 6-06-2025 | ఎడిటర్ : నామ వినోద్ | పేజీలు : 12 వెల : 2-00

## రాష్ట్రంలోని సాంస్కృతిక సంస్థలకు మరింత ఊతం

- ఐసీసీఆర్‌తో రాష్ట్రప్రభుత్వం ఒప్పందం



**న్యూఢిల్లీ, జూన్ 5, పొలిటికల్ పవర్ న్యూస్:** సాంస్కృతిక దౌత్యం, అంతర్జాతీయ సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించుకోవడం కోసం భారతీయ సాంస్కృతిక సంబంధాల మండలి(ఐసీసీఆర్)తో రాష్ట్రప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం, ఐసీసీఆర్ కార్యాలయంలో జరిగిన ఈ ఒప్పందంపై విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శి, ఐసీసీఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మనీషా స్వామి, రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మల్లికార్జునరావు సంతకాలు చేశారు. కార్యక్రమానికి ఐసీసీఆర్ డైరెక్టర్ జనరల్ నందిని సింగ్లా, ఏపీ భవన్ స్పెషల్ కమిషనర్ ఆర్జా శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ ఒప్పందంతో ఏపీలోని సాంస్కృతిక సంస్థలు బలోపేతం కావడంతో పాటు అంతర్జాతీయ సాంస్కృతిక సంబంధాలు మెరుగుపడతాయి. ప్రపంచ సాంస్కృతిక రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రాధాన్యం ఈ ఒప్పందంతో మరింత ఇనుమడించనుంది.

# మోదీ నివాసంలో ‘సిందూర్ మొక్క’

- ప్రపంచ పర్యావరణ దినం సందర్భంగా నాటిన ప్రధాని



**న్యూఢిల్లీ, జూన్ 5, పొలిటికల్ పవర్ న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినం సందర్భంగా గురువారం ప్రధాని మోదీ తన అధికార నివాస ప్రాంగణంలో సిందూర్ మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎక్స్‌లో మోదీ స్పందిస్తూ.. దేశంలోని మహిళల స్ఫూర్తికి, పరాక్రమానికి ఈ మొక్క గుర్తుగా ఉంటుందని పేర్కొన్నారు. ఇటీవల తాను గుజరాత్‌లోని కచ్‌కు వెళ్లినపుడు 1971 యుద్ధ సమయంలో అత్యంత ధైర్యం ప్రదర్శించిన మహిళల బృందం తనకు ఈ మొక్కను బహూకరించిందని చెప్పారు. ఢిల్లీలోని 7, లోక్‌కళ్యాణ్ మార్గ్ నివాసంలో ఆ మొక్కను నాటుతానని అప్పుడే వాళ్లకు మాట ఇచ్చానన్నారు. కాగా, ప్రపంచ పర్యావరణాన్ని కాపాడటానికి ప్రతి దేశం స్వప్రయోజనాలు పక్కనబెట్టి ముందుకు రావాలని ఓ వీడియో సందేశంలో ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

**ప్రపంచంలోనే ఎత్తైన చినాబ్ బ్రిడ్జి నేడు ప్రారంభం**

దేశ రైల్వే చరిత్రలో శుక్రవారం నూతన ఘట్టం ఆరంభం కానుంది. జమ్మూ-కశ్మీర్‌లో చినాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే ఎత్తైన వంతెనను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. చినాబ్ నదిపై 359 మీటర్ల ఎత్తులో నిర్మించిన ఈ ఉక్కు వంతెన ఈఫిల్ టవర్‌ను మించిపోయింది. భూకంప ప్రభావం, వేగంగా వీచే గాలులతో ముప్పు ఉన్నప్పటికీ అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ ఇంజినీరింగ్ అద్భుతాన్ని సృష్టించారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టులో భాగంగా దీన్ని నిర్మించారు. ఇందులో భాగంగానే నిర్మించిన అంజి బ్రిడ్జిని కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ఇదే సందర్భంగా శ్రీ మాతా వైష్ణోదేవి కాట్రా-శ్రీనగర్‌ల మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెసకు కూడా పచ్చజెండా ఊపనున్నారు. కాట్రాలో రూ.46వేల కోట్లు విలువ చేసే ప్రాజెక్టులను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు.

## కాళేశ్వరంపై 10న సీఎం సమీక్ష!

- బనకచర్ల-గోదావరి అనుసంధానంపై కూడా..
- ఉద్యోగుల అంశాలపైనే సుదీర్ఘ చర్చతో.. గురువారం నాటి భేటీలో జరగని సమీక్ష



**హైదరాబాద్, జూన్ 5, పొలిటికల్ పవర్ న్యూస్:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎసఏ) ఇచ్చిన నివేదికతోపాటు బ్యారేజీల వైఫల్యానికి కారకులైన వారిపై విజిలెన్స్ చేసిన సిఫారసులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 10న సమీక్షించే అవకాశాలు ఉన్నాయి. గురువారం నాటి క్యాబినెట్ సమావేశంలోనే ఈ సమీక్ష ఉంటుందని భావించినా.. ఉద్యోగులకు సంబంధించిన అంశాలపైనే సుదీర్ఘంగా చర్చ జరగడంతో వాయిదా పడింది. వాస్తవానికి రెండున్నర నెలల కిందటే కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్‌డీఎసఏ నివేదిక ఇచ్చింది. దాని ప్రకారం బ్యారేజీలపై కార్యాచరణ ప్రణాళికలు అందించాలని ప్రభుత్వం నిర్మాణ సంస్థలను కోరింది. కానీ మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ ధిక్కారస్వరం వినిపించడంపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో సీఎం సమీక్ష కీలకంగా మారింది. ఇక కీలకమైన గోదావరి-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టు అంశంపై కూడా సీఎం 10వ తేదీన సమీక్షించనున్నారు.

# ఒకేసారి రైతు భరోసా

- అదీ.. పంట వేసేనాటికే అందరికీ!
- నిధులు జమ చేసుకుని మంచిరోజున
- ఇవ్వాలని క్యాబినెట్ భేటీలో అభిప్రాయం
- నష్టం వచ్చినా 2 పంటలకూ బోనస్!



**హైదరాబాద్, జూన్ 5, పొలిటికల్ పవర్ న్యూస్:** ఇన్నాళ్లుగా ఇస్తున్నట్టు దఫదఫాలుగా కాకుండా రైతులందరికీ ఒకేసారి రైతు భరోసా మొత్తాన్ని అందించాలనే ప్రతిపాదనపై.. గురువారంనాటి క్యాబినెట్ భేటీలో చర్చ జరిగింది. అలా ఒకేసారి ఇవ్వడానికి అవసరమైన నిధులు జమచేసుకుని.. ఒక మంచి రోజు చూసుకుని ఆ మొత్తాన్ని, అదీ పంటవేసేనాటికే ఇవ్వాలనే మంత్రివర్గం అభిప్రాయపడింది. అలాగే.. ఈ భేటీలో సన్నధాన్యానికి బోనస్ విషయంపై కూడా చర్చ జరిగినట్టు సమాచారం. వానకాలం పంటకు మాత్రం బోనస్ ఇద్దామని.. యాసంగి పంటకు కూడా ఇస్తే నష్టం వస్తుందని అధికారులు చెప్పినట్టు తెలిసింది. యాసంగి ధాన్యంలో నూక శాతం ఎక్కువగా ఉంటుందని, దీంతో బియ్యం శాతం తక్కువ అవుతుందని.. ఆ బియ్యాన్ని బాయిల్ చేయాలంటే మళ్లీ ఖర్చు అవుతుందని.. బోనస్ ఇవ్వడం వల్ల నష్టం వస్తుందని వారు వివరించినట్టు సమాచారం. అయితే మంత్రి వర్గం మాత్రం దీనికి ఒప్పుకోలేదు. నష్టం వచ్చినా రెండు పంటలకూ బోనస్ ఇవ్వాలనే నిర్ణయించింది. పంటలు పండించే రైతుకే నేరుగా బోనస్ వెళుతున్నందున.. అది ఉపయోగపడుతుందని మంత్రివర్గం అభిప్రాయపడింది.

## నెలాఖరుకే నోటిఫికేషన్

- స్థానిక ఎన్నికలపై సర్కారు ముందుకే
- 15వ తేదీన మరోసారి క్యాబినెట్ భేటీ




**హైదరాబాద్, పొలిటికల్ పవర్ న్యూస్:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఖాయమైందా? పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈ నెలాఖరులోపు ఎన్నికల ప్రకటన కూడా జారీ కానుందా? విశ్వసనీయవర్గాలు ఈప్రశ్నలకు అవుననే సమాధానమిస్తున్నాయి. గురువారంనాడు భేటీ అయిన రాష్ట్ర మంత్రి వర్గం ఉద్యోగుల డిమాండ్లు, మెట్రో విస్తరణ, రహదారుల అభివృద్ధి సహా మొత్తం 56 కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించింది. స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించేందుకు ఈ నెల 15న మరోసారి సమావేశం కానున్నటు.. అప్పుడు పూర్తిస్థాయిలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ జోరు పెంచింది. అందులో భాగంగా.. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం.. వారికి 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు పోయే యోచనలో అధికార పార్టీ ఉన్నట్లు పార్టీ శ్రేణుల్లో ప్రచారం జరుగుతోంది.




# ఆర్సీబీపై కేసు

- తొక్కిసలాట ఘటన నేపథ్యంలో సుమోటోగా నమోదుచేసిన పోలీసులు
- కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌పైనా.. బెంగళూరు పోలీస్ కమిషనర్ సస్పెండ్



**బెంగళూరు, జూన్ 5, పొలిటకల్ పవర్ న్యూస్:** బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద 11 మందిని బలిగొన్న తొక్కిసలాట ఘటనలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్లపై కేసు నమోదైంది. ఈ ఘటనపై బెంగళూరు పోలీసులు సుమోటోగా ఫిర్యాదును నమోదుచేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస)లోని సెక్షన్ 105 సహా ఐదు సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని వదిలిపెట్టేది లేదని ప్రకటించిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు ప్రారంభించింది. బెంగళూరు పోలీస్ కమిషనర్ బి.దయానందను సస్పెండ్ చేసింది. అడిషనల్ పోలీస్ కమిషనర్ వికాశ్ కుమార్, డిప్యూటీ పోలీస్ కమిషనర్ శేఖర్‌పైనా వేటుపడింది. కబ్బన్ పార్క్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ సి. బాలకృష్ణ, కబ్బన్ పార్క్ సీఐ ఏకే గిరీశ్‌లను సస్పెండ్ చేసింది. ఈ కేసును సీఐడీకి ఇవ్వాలని సీఎం సిద్దరామయ్య నేతృత్వంలో జరిగిన క్యాబినెట్ సమావేశం నిర్ణయించింది. ఈ వివరాలను ముఖ్యమంత్రి మీడియాకు తెలిపారు.

**సుమోటోగా స్వీకరించిన హైకోర్టు**

తొక్కిసలాట ఘటనను కర్ణాటక హైకోర్టు ధర్మాసనం సుమోటోగా స్వీకరించింది. హైకోర్టు చీఫ్ జస్టిస్ వి.కామేశ్వరరావ్, జస్టిస్ సీఎం జోషిల ద్విస భ్య ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తీరును తప్పుబట్టింది. ఐపీఎల్ విజేత ఆర్‌సీబీ సభ్యులతో రెండుచోట్ల ఎందుకు సంబరాలు నిర్వహించారని ప్రశ్నించింది. స్టేడియం వద్ద ఎలాంటి బందోబస్తు ఏర్పాటుచేశారు? క్రికెటర్ అభిమానుల నియంత్రణకు తీసుకున్న చర్యలు ఏమిటని సర్కారును నిలదీసింది. క్రీడాకారులు ఏ దేశానికి ఆడారని సన్మానం చేయదలచారని ప్రశ్నించిది. అడ్వకేట్ జనరల్ శశికరణ శెట్టి స్పందిస్తూ, ఘటనపై న్యాయ విచారణకు ఇప్పటికే ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. దీంతో విచారణను బెంచ్ ఈ నెల 10వ తేదీకి వాయిదా వేస్తూ, సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

# భూభారతి గ్రామ సభలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వాడి కృష్ణారావు

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 05:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం మీద అవగాహన కోసం నిర్వహిస్తున్న గ్రామ సభలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావుఈరోజు పాల్గొన్నారు వెంకటాపూర్ గుమలాపూర్ గ్రామాల్లో జరిగిన గ్రామ సభలో తాసిల్దార్ ఇతర రెవెన్యూ అధికారులతో కలిసి పాల్గొన్న కార్యక్రమం లో మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణి పేరుతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని ఇది రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టిబాబు శంకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేశం గౌడ్ మాజీ ఎంపిటిసి సభ్యులు కారుకూరి నర్సయ్య కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు



# ఎంపీ డా.మల్లురవి పై ఆరోపణలు ఖండించిన ఎం.రవి నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఘనపూర్

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ చైర్మన్ గా ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్. మల్లురవిని స్వాగతిస్తున్నామని ఘనపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & దిశా జిల్లా కమిటీ మెంబర్ మూడవత్ రవినాయక్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎం.రవి నాయక్ మాట్లాడుతూ... గద్వాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలో పాల్గొన్న డాక్టర్.ఎంపీ మల్లు రవి, అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే విజయుడు నీ వెంటబెట్టుకుని సరితమ్మ ఇంటికి వెళ్లి, శాలువ కప్పడం క్రమశిక్షణ ఉల్లంఘన కిందికి ఎలా వస్తుందని ధ్వజమెత్తారు. ఆదివారం రోజు పదవి బాధ్యతలు స్వీకరించిన, సోమవారం రోజు క్రమశిక్షణ తప్పారని గద్వాల జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేసిన పనికి స్పందిస్తూ... టిఆర్ఎస్ పార్టీకి చెందినటువంటి ఎమ్మెల్యేను వెంటబెట్టుకొని తిరగటం ఏమిటని ప్రశ్నించిన వారికి సూటిగా సమాధానం చెబుతూ... సర్వసాధారణంగా గద్వాల్ నియోజకవర్గంలో క్రమశిక్షణ కమీటీ చైర్మన్ హెూదాలో, స్థానిక ఎమ్మెల్యే తో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడంతో, అక్కడ కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి నాయకులు



జీర్ణించుకోలేక అధిష్టానం ఫిర్యాదు చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎం.రవి నాయక్ పేర్కొన్నారు. ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఓటమికి బిఆర్ఎస్ నాయకులు చేసిన కుట్రలకు, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కుంగిపోయారని, కాంగ్రెస్ పార్టీ ఓటమికి కారణమైన నాయకులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న క్రమశిక్షణ కమీటీ చైర్మన్ ను, తప్పు పట్టడం సరైన పద్ధతి కాదని రవి నాయక్ తీవ్రంగా ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన అభివృద్ధి పనులకు ఎంపి కొంత శాతం కమీషన్ తీసుకొని బిల్లులు చేయించారని ఆరోపించడం సరికాదని, ఆరోపణలు చేయడము కాదు, సాక్షాలు ఉంటే దమ్మ్ముంటే బయట పెట్టండి. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు ఎంపీ తన వంతు కృషి చేస్తూ ప్రతి అసెంబ్లీలో స్థానంలో కలుపుకొని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న విషయాన్ని వారు జీర్ణించుకోలేక కుటీర నాటకాలను అక్కడక్కడ ఇలా ప్రదర్శించడం ఈ మధ్యకాలంలో సర్వసాధారణంగా అందరూ చేసినట్లు మనం చేస్తే కూడ ఏం కాదులే అనే భవనంతో ప్రవర్తించటం మంచిది కాదని రవి నాయక్ హితవు పలికారు. రాష్ట్ర రాజకీయాల్లో డాక్టర్.మల్లురవి మచ్చలేని నాయకుడని, ఆయనపై ఆరోపణలు సరికాదని, ఆయన వ్యక్తిత్వం గురించి పూర్తిగా తెలుసుకున్న తర్వాతనే ఆరోపణలు చేయాలని ధూయబట్టారు. ఒకరిపై ఆరోపణలు చేసేటప్పుడు, తగిన ఆధారాలు కలిగి ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని దీనికి నిదర్శనం రాజీవ్ యువశక్తి పథకం అని అన్నారు. ప్రతి గ్రామం లో, ప్రతి మండల పరిధిలో, జిల్లా స్థాయిలో, ఇలాగే అభివృద్ధి పనులు జరగాలంటే వచ్చే లోకల్ బాడీ ఎలక్షన్ లో, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక సంఖ్యలో ఓటు వేసి గెలిపించాలని ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య యాదవ్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మామిడి తోటలో భారీ కొండ చిలువ కలకలం

**- చక్కచక్యంగా వ్యవహరించి బంధించిన కృష్ణ సాగర్**

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం చిలకటోనిపల్లి గ్రామం సర్వేశ్వర్ రెడ్డి రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ వ్యవసాయ పొలం మామిడి తోటలో 15 అడుగుల భారీ కొండచిలువను చూసిన స్థానిక కూలీలు మహబూబ్ కు సమాచారం ఇచ్చారు. మహబూబ్ వెంటనే మామిడి తోట యజమాని సర్వేశ్వర్ రెడ్డికి విషయాన్ని తెలుపగా సర్వేశ్వర్ రెడ్డి పెద్దమందడి ఎస్ఐ శివకుమార్ కు తెలియజేశారు. కొత్తకోటలో ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న చీర్ల, కృష్ణసాగర్ కు విషయాన్ని తెలియజేస్తే వెంటనే చిలకటోనీపల్లి గ్రామానికి మామిడి తోట దగ్గరకు చేరుకొని 15 అడుగులు 30 కేజీల భారీ కొండచిలువను బంధించడం జరిగింది. కృష్ణ సాగర్ మాట్లాడుతూ... ఇంత భారీ పామును చూడడం ఇదే మొదటిసారి చూసానని తెలిపారు. బంధించిన కొండచిలువను ఫారెస్ట్ అధికారుల సూచన మేరకు తిరిగి అడవి ప్రాంతంలో





వదిలివేస్తానని తెలిపారు. ఈ 15 అడుగులు దాదాపు 30 కేజీల బరువు గల ఈ కొండచిలువను అధికారుల సూచన మేరకు వారు సూచించిన ప్రదేశంలో తిరిగి అడవిలోకి వదిలేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా పాములు, వన్య ప్రాణులు కనబడితే వాటికి దూరంగా జరిగి నాకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్నేక్స్ సొసైటీ సభ్యులు ఏర్పుల గోపాల్ యాదవ్, కావలి భాస్కర్, మహబూబ్, మైనుద్దీన్, భాగ్యలక్ష్మి పెంటన్న పల్లవి వనజ ఫాతిమా పావని కుమారి పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
మన చుట్టూ ఉండే పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం రోజు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆటవీశాఖ ఆధ్వర్యంలో ఎకో పార్క్ దగ్గర ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని వనపర్తి అదనపు కలెక్టర్ యాదయ్య తో కలిసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వనపర్తి పట్టణంలోని ఏకో పార్క్ పరిసర ప్రాంతాలను శ్రమదానం శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... అధునాతన విజ్ఞానం విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో మనిషి తన ముగడకు కావలసిన చాలా వాటిని యంత్రాల సహాయం ద్వారా అందిపుచ్చుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో కర్మాగారాలు ఫ్యాక్టరీలు వాహనాల వల్ల కొంత కాలుష్యం ఏర్పడటం సహజం. కానీ వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ మార్గాలు ఎన్నో ఉన్నాయి. అందులో ప్రధానంగా మొక్కలు నాటడం పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవడం శాస్త్రవేత్తల సూచనలు పాటించడం మన కనీస బాధ్యత



గుర్తుంచుకోవాలని వివరించారు. వని అంటే నీరు అని నీరు సమృద్ధిగా ఉండటం వల్ల వనపర్తికి ఆ పేరు వచ్చి ఉంటుందని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ యాదయ్య మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి ఇంటి పరిసర ప్రాంతాలలో కనీసం మూడు మొక్కలనైనా నాటి పెంచి పెద్ద చేయాలని సూచించారు. ప్రభుత్వ సేవకులపై ఎల్లప్పుడూ ఆధార పడకుండా తమ వీధులను తాము శుభ్ర పరుచుకునే శ్రమదానం నెలలో ఒక్కసారైనా చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అటవీ శాఖ అధికారి నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ... మన జిల్లా సస్యశ్యామలంగా ఉండాలంటే ప్రధానంగా నీటి వనరులకోసం భూగర్భ జలాలను పెంచుకోవాలని అన్నారు. అందుకు చెట్లను పెంచడమే అసలైన మార్గమని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి



ఇంకుడుగుంటలు ఉండాలని అన్నారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు సామాజిక కార్యకర్తలు మున్నగువారు పర్యావరణ అవగాహన ర్యాలీ ఏకో పార్క్ నుండి మర్రికుంట వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు కలెక్టర్, యాదయ్య, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్, వెంకటేశ్వర్లు, అటవీ శాఖ ఫారెస్ట్ రేంజ్ అధికారి, నిఖిల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్,వనపర్తి సీఐ, కృష్ణయ్య రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు, స్నేక్ సొసైటీ సభ్యులు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 05:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో నాల్గవ రోజు కోరుట్ల పురపాలక సంఘంలో అన్నీ వార్డుల యందు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ర్యాలీ అన్నీ వార్డులలో పర్యావరణ ప్లాస్టిక్ నిషేదం పై నినాదాలతో పట్టణ ప్రజలకు సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడరాదు అని, "చెట్లు నాటుదాం-వచ్చదనాన్ని పెంచుద్దాం" మరియు తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట , సీజినల్ వ్యాదులు రాకుండా ముందు జాగ్రత్త గురించి, ఎనిమల్ బర్త్ కంట్రోల్ ( ఏ బి సి,) గురించి అవగహాన కల్పించడం జరిగినది. ప్రపంచ పర్యావరణ దినోత్సవము సందర్భంగా ఐలాపూర్ రోడ్ లో మొక్కల నాటడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, డి ఎం ఎస్ హెచ్ ఓ పోగ్రామ్ ఆఫీసర్,మున్సిపల్, డి వై ఈ ఈ, ఏ ఈ మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్.పి. లు,. మహిళా సంఘ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు




# కోరుట్ల మున్సిపాలిటీ కి ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డు



**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 05:**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ హైద్రాబాద్ కోరుట్ల మున్సిపాలిటీ కి టీజీపీసీబీ ఉత్తమ పర్యావరణ పనితీరు " అవార్డుకు ఎంపిక కాబడినది. ఇట్టి అవార్డు ను ఈ రోజు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారి మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ గుగ్లావత్ రవి ఐఏఎస్ చేతుల మీదుగా హైదరాబాద్ లో తీసుకోవడం జరిగినది ఇట్టి సందర్భంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణ పరిధిలో ఇంటింట చెత్త సేకరణ, వెహికల్ ట్రాకింగ్ సిస్టం, తడి చెత్త తో ఎరువు తయారీ, డి ఆర్ సి సి సెంటర్ ద్వారా చెత్తను తడి- పొడి చెత్త గా వేరు చేస్తూ పర్యావరణానికి హానికలుగకుండా ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చుటకు మున్సిపల్ ఆటోల ద్వారా సేకరించిన చెత్తను వివిధ రకాలుగా వేరుచేసి రీసైక్లింగ్ కొరకు పంపడం జరుగుతున్నదని ఇందుకుగాను తెలంగాణ ప్రభుత్వ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు గారు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో సర్వే నిర్వహించి మన కోరుట్ల మున్సిపాలిటీని ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డుకు ఎంపిక కాబడినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ ఇందుకు సహకరించినందుకు గాను పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపినారు.

# గ్రామదేవతల పున ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 05:**
కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో గ్రామదేవతల పునప్రతిష్ట కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారుఈసందర్భంగా గ్రామ ప్రజలు జువ్వడి కృష్ణారావును ఘనంగా సన్మానించారుకృష్ణారావు వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి ఆశిరెడ్డి రాజేశం కృష్ణారెడ్డిసత్తిరెడ్డి దొమ్మటి నరేందర్ దొమ్మటి తిరుపతి అక్షయ్ రాజశేఖర్ రాంమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పొలిటికల్ పవర్ న్యూస్ తెలుగు దిన పత్రికతో

# ముఖాముఖి మైనింగ్ ఇన్చార్జి ఏడి

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,06:**
కొమురం భీం జిల్లా కేంద్రంలో జోరు అందుకున్న అక్రమ మైనింగ్ జోరుగా రాత్రి పగలు అని తేడా లేకుండా స్థానిక సహజ వనరులను దోచేసుకుంటున్న వైనం ఒకే డిడి పై మూడు నాలుగు ట్రాక్టర్లతో దోచేస్తున్న అధికారుల మౌనం వెనుక మతలబ్ ఏమిటి ఇట్టి విషయంపై పొలిటికల్ పవర్ న్యూస్ తెలుగు దినపత్రిక మైనింగ్ ఏడి తో ముఖాముఖి ఎవరైనా అక్రమ మైనింగ్ చేపడితే వారిపై చట్టపర చర్యలు తప్పవు అన్నారు జిల్లాలో జోరుగా అక్రమ మైనింగ్ మామూళ్ల మత్తులో అధికారుల ?

మైనింగ్ జిల్లా అధికారి సమాధానం మా కార్యాలయ సాంకేతిక సిబ్బంది తరచు పలుమార్లు తనిఖీలు నిర్వహిస్తూ అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాలపై జరిమానాలు విధిస్తూ 2024 25 ఆర్థిక సంవత్సరంలో అక్రమ ఇసుకపై 145 కేసులు నమోదు చేసి రూపాయలు 16 82 356 జరిమానా రూపంలో వసూలు చేసాము

జిల్లాలో ఇసుక అనుమతులపై వివరణ ?

అధికారి సమాధానం సంబంధిత ఆయా మండలాల తాసిల్దారులు స్థానిక అవసరాలకు ఒక ట్రాక్టర్ కు 1400 రూపాయల డీడీ ని కట్టించుకొని సరఫరాకు అనుమతులు ఇవ్వడం జరుగుతుంద

ఇక్కడి ఇసుక ఉపయోగాలు ?

అధికారి సమాధానం స్థానిక అవసరాలకు మరియు ప్రభుత్వ పనులకు ఉపయోగించడం జరుగుతుంది

బెండర శివారులో జరుగుతున్న మైనింగ్ ?

అధికారి సమాధానం ప్రభుత్వ మెడికల్ కాలేజీ పనుల కొరకై అనుమతులు ఇవ్వడం జరిగింది

జిల్లాలో గల మైనింగ్ ఆదాయం ఎంత ?

అధికారి సమాధానం 2024 2025 సంవత్సరానికి 7.85 కోట్ల ఆదాయం లభించింది

జిల్లాలో గల ఆదాయపు సహజ వనరులు ఎన్ని ఎక్కడెక్కడ ?

అధికారిక సమాధానం జిల్లాలో గల కౌటాల మండలంలో 7 కంకర క్వారీలు నాలుగు కంకర మిషన్లు కలవు

రెబ్బెన మండలంలో రెండు తెల్ల శుద్ధ క్వారీలు కలవు

జిల్లాలో అక్రమ మైనింగ్ జరగకుండా తాము పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తాం

- పేదింటి ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.
- ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ లు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు



**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 05:**
కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఆయా గ్రామాల ప్రముఖులతో కలిసి అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి బిఆర్ఎస్ చేయలేని పనిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోని అర్హులైన వారందరిని గుర్తించి ఇందిరమ్మ ప్రెసిడెంట్ పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారుపేద ప్రజలు కూడా సన్నబియ్యంతో కడుపునిండా ఉండాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని గ్యారెంటీలను అందజేస్తూ అభివృద్ధి సంక్షేమ వైపు ముందుకు సాగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు వచ్చిన హామీ మేరకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇలా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది కోరుట్ల నియోజకవర్గం మొత్తంలో సుమారు 5000 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని నిర్మాణం ఎలా జరుగుతుంటే అలా డబ్బులు మీ బ్యాంకు ఖాతాలో జమవుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుల్లు ఏలేటి శశిందర్ రెడ్డి, వివిధ గ్రామాల ఇందిరమ్మ కమిటీ శభ్యులు, వివిధ శాఖల మండద్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# మండలవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

- 70శాతం పట్టాల పంపిణీ పూర్తి





**పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వరావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ భాష జూన్05 :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమం మండలవ్యాప్తంగా కొనసాగుతుంది. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పేద మధ్యతరగతి ప్రజల సొంతింటి కలల నెరవేర్చడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినపథకంగా,



పేదవాడి సొంతింటి కలగానే మిగలకుండా ప్రతి కుటుంబానికి పక్కా ఇంటి నిర్మాణం చేపట్టాలని హక్కుగా భావించి నిర్మాణం చేపట్టే కా ర్య క్ర మం తీసుకున్నామని,స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ పలుమార్లు తెలియచేశారు.మండల వ్యాప్తంగా ఈ విధంగా అర్హుల జాబితాను తెలుసుకోవచ్చు. అచ్యుతాపురం -07,అనంతరం -20, ఆసూపాక -19, బచ్చువారిగూడెం -13 ,దిబ్బగూడెం -33,గాండ్లగూడెం -32,గుమ్మడవల్లి -35 , జమ్మిగూడెం -14, కన్నాయిగూడెం -22, కావడిగుండ్ల -22, కేసప్పగూడెం -06, కొత్త మామిళ్లవారిగూడెం -22, కోయ రంగాపురం -50, మద్దికొండ -07, మల్లాయిగూడెం -42, మొద్దులమాడ -12, నందిపాడు -21 ,నారంవారిగూడెం -30, నారంవారిగూడెం కాలనీ -18, నారాయణపురం -43, ఉట్లపల్లి -19 పాత అల్లిగూడెం -05 పాత రెడ్డిగూడెం -00, రామన్నగూడెం -04, తిరుమలకుంట -49 ,వేదాంతపురం -13 వినాయకపురం -54, మొత్తం -612 మొదటి విడతగా ప్రకటించారు.దీనిలోని వికలాంగులు మరియు వితంతువుల లబ్ధిదారుల జాబితానుకూడా పొందుపరిచారు.

మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణము చేపట్టి ప్రభుత్వం వారు ఇచ్చే ఐదు లక్షల రూపాయలతో 400 చదరపు అడుగులు తో నిర్మాణం చేపట్టి పూర్తి చేసుకున వలసినదిగా తెలియజేశారు.


# పేదలకు అండగా నిలబడటం నా భాద్యత

- అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,05:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట,అశ్వారావుపేట, ములకలపల్లి,చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మానవతా దృక్పథంతో ముందడుగు వేస్తున్నారు. ఐదు మండలాలలో అనారోగ్యంతో ప్రయివేట్ ఆసుపత్రులలో ట్రీట్మెంట్ పొందిన వారు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోగ ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేయించి హైదరాబాద్ ముఖ్యమంత్రి సహాయనిధి విభాగంలో 245 అప్లికేషన్లను స్వయంగా అధికారులకు అందజేశారు.సంబంధిత బాధితులకు వీలైనంత త్వరగా సహాయం అందించాల్సిందిగా అధికారులను కోరారు.పేద ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉండడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## వివాహాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం రోజు పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. 1. వనపర్తి పట్టణం శ్రీనివాస పద్మావతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అనంత రమాదేవి చంద్రశేఖర్ రెడ్డిల కూతురు వివాహ మహోత్సవానికి హాజరైనా నూతన వధూవరులను ఆశీర్వదించారు. 2. లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించిన ఖిల్లా ఘన్పపురం సల్కెలాపురం గ్రామానికి చెందిన ఆత్మకూరు వారి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే లక్ష్మీ గాయత్రి, కార్తీక్ రెడ్డి దంపతులను ఆశీర్వదించరూ. 3. సంఘం ఫంక్షన్ హాలులో నిర్వహించిన జల్లెండ్ల తిరుపతమ్మ జల్లెండ్ల బాలయ్య కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్

# ఇళ్ల లబ్ధిదారులకు నగదు చెల్లింపు



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో :** వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురం మండలం మహ్మదుస్సేన్ పల్లి గ్రామానికి 15మంది డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు గురువారం రూ. 23,32,796 నగదును పంపిణీ చేశారు. 2022వ సంవత్సరంలో వివిస్సి ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరఫున నిర్మించిన ఇళ్లకు సంబంధించిన బిల్లులు నేడు మంజూరవడంతో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు నేడు లబ్ధిదారులకు అందజేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. నిరుపేదలైన మా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గతంలోనూ రూ 23 లక్షలు ప్రస్తుతం రూ 23 లక్షలు మంజూరు చేయించి ఇచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని లబ్ధిదారులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శశివర్ధన్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కూతురు పెళ్లికి హాజరైన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జేజేఆర్ ఫంక్షన్ హాలులో గురువారం నిర్వహించిన పెద్దమందడి మండలం ఎంపీడీఓ సద్గుణ కుమార్తె వివాహానికి హాజరైన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తల్లిదండ్రులకు పిల్లల వివాహాలు జరిగిపోతే జీవితంలో సక్సెస్ సాధించామన్న తృప్తి మిగులుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సి వెంకటయ్య, మనిగిళ్ల తిరుపతిరెడ్డి, వివేక్, రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖ క్షేత్రాధికారి ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం

**పలు కార్యక్రమాలు చేపట్టిన అటవీశాఖ అధికారులు**




**పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వరావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ భాష జూన్ 05:**
ఈ రోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, అశ్వరావుపేట అటవీ క్షేత్రాధికారి ఎమ్ మురళి ఆధ్వర్యంలో 2025-26 -ఎన్విరాన్మెంట్ తీమ్ (ప్లాస్టిక్ నిర్మూలన, పర్యావరనాన్ని కాపాడుట ) ను అనుసరించి ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ అశ్వారావుపేట అవరణలో పలు జాతుల మొక్కలను నాటడం, ప్లాస్టిక్ నిర్మూలన చేయటం వంటి పనులు చేయడం జరిగింది. మరియు అశ్వరావుపేట నుండి భద్రాచలం రోడ్ వైపు గా పర్యావరణ స్లోగాన్స్ చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# దేశవ్యాప్త కుల ఘనన కాంగ్రెస్ ఐ పార్టీ దే ఈ విజయం

**పొలిటికల్ పవర్ & పి ఎన్ 9టీవీ హైదరాబాద్ బ్యూరో.** మన భారత దేశం కి 3సారి ప్రధాని గా శ్రీ నరేంద్ర మోదీ బిసి ఐనను దేశ వ్యాప్తంగా అణగారిన వర్గం లకి ఎలాంటి ప్రభుత్వం సహాయం అందక పోవడం మా కాంగ్రెస్ ఐ పార్టీ నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ ఈ దేశప్రజల కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర లో కుల ఘననపై సెంట్రల్ లో ఉన్న బీజేపి ప్రభుత్వం నీ డిమాండ్ చేయడం కానీ సెంట్రల్ లో 400సీట్లు రాక ప్రాంతీయ పార్టీ లతో అధికారం దక్కించుకున్న బీజేపి అధికారం లో మా కాంగ్రెస్ ఐ పార్టీ ఒత్తిడి పై దేశ వ్యాప్తంగా కుల ఘనన పై ప్రధాని శ్రీ మోదీ గారు సెంట్రల్ కాబినెట్ లో కుల గణన పై తీర్మానం పై ఈ దేశం లో మెజారిటీ శాతం ఆర్యధిక మైన బిసి ల పై మా తెలంగాణ సిఎం శ్రీ రేవంత్ సార్ బిసి కుల ఘననపై జాతీయ బిసి సంఘాల ద్వారా రేవంత్ సార్ కి ప్రధాని పై వొత్తిడి చేసి దేశ వ్యాప్తంగా కుల ఘననద్వారాఅన్ని వర్గం వారికి సమన్యాయం చేపించిన శ్రీ రాహుల్ గాంధీ కి ప్రత్యేక ధన్యవాదములు చెప్తు పహాల్గం లో జరిగిన ఉగ్రవాదులు పై స్పందించి శ్రీ రాహుల్ గాంధీ గారు కాశ్మీర్ ను సందర్శించి ప్రాణాలు కోల్పోయిన బాధితుల నీ పరమర్శ పై ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు వెంటనే పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశం జరపాలని ఉగ్రవాదం దేశం ప్రగతి కి ఆటంకం పై ఉగ్రవాదులచేతి లో వీర మరణం పొందిన స్వర్గీయ మాజి ప్రధాని శ్రీ ఇందిరా గాంధీ శ్రీ రాజీవ్ గాంధీ లకి జోహార్లు అర్పిస్తు తెలంగాణ లో బిసి కుల ఘననచేసిన శ్రీ రేవంత్ సార్ రాజీవ్ యువ శక్తి పథకం ను స్వర్గీయ మా జి ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ. అమరులు ఐన రోజు మే 21 తేదీన రాజీవ్ యువశక్తి పథకం పత్రాలు లబ్ధిదారులు కి ఇచ్చి జూన్ 2తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేళ బ్యాంకు ఖాతాలో సబ్సిడీ జమ చేయించాలి అని సిఎం ను కోరుతున్నాను మరియు నూతన చీఫ్ సెక్రటరీ గా నియమితులు ఐన శ్రీ రామకృష్ణ రావు (ఐఏఎస్ )సార్ గారికి తెలంగాణ రాష్ట్ర ప్రజల శుభాకాంక్షలు నమస్కారం లతో జై తెలంగాణ జై. జయహో ఇండియా మీ కొలిపాక తులసి దాస్ llm హై కోర్ట్ న్యాయ వాది అఖిల భారత పద్మశాలిసొసైటీ న్యాయ విభాగం కార్యదర్శి 85004999992 కంద కట్ల స్వామి అఖిల భారత సొసైటీ జాతీయ చైర్మన్ 3. కమతం



మురళి తెలంగాణ పద్మశాలి సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు (కార్పొరేటర్ )కాంగ్రెస్ ఐ పార్టీ కే "శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ ఐ పార్టీ హైదరాబాద్ నాయకుడు అఖిల భారత పద్మశాలి జాతీయ ప్రతినిధి **7601044470@kolipaka ksr (x)**

## ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలి



**పొలిటికల్ పవర్ న్యూస్ అనపర్తి నియోజకవర్గ ప్రతినిధి జూన్ 05:**



తూర్పుగోదావరిజిల్లా బిక్కవోలు మండలం తొస్సిపూడి గ్రామంలోని లాకులు వద్ద ప్రపంచ పర్యవరణదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మొక్కలును నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యవరణాన్ని ప్రతిఒక్కరూ పరిరక్షించుకోవాలిని, సమస్త ప్రాణకోటికి ఆక్సిజన్ నే జీవనాధారం అని అలాంటి ఆక్సిజన్ ను స్వచ్ఛంగా అందించే మొక్కలును విరివిగా నాటి వాతావరణాన్ని పరిరక్షించుకోవాలిని అన్నారు. ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలును నాటి వాటిని పరిరక్షించాలని తెలిపారు. అనంతరం డ్వాక్రా మహిళసంఘాలుకు మొక్కలును అందచేసారు. ఈకార్యక్రమంలో అధికారులు,నియోజకవర్గ కూటమి నాయకులు,మండల కూటమి నాయకులు,గ్రామ కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ సాక్షిగా ప్రేమ జంట పై దాడి!

**పొలిటికల్ పవర్ న్యూస్ 9టీవీ తెలంగాణ స్టేట్ బ్యూరో కుశనపల్లి సతీష్:**
వరంగల్ జిల్లా:జూన్ 05
పొలిటికల్ పవర్ న్యూస్ 9టీవీ. పోలీస్ స్టేషన్ ఆవరణలోనే ప్రేమ జంటపై దాడి జరిగింది. హనుమకొండ జిల్లాలోని నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రేమ పెళ్లి వ్యవహారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. హన్మకొండ జిల్లా శాయంపేట మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన నితీషా,శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన పల్లెబోయిన మణిరాజ్, గత నెల 24న వడాల నితీషా ను ప్రేమ వివాహం చేసుకున్నాడు,పెళ్లి అనంతరం శనిగరంలోని తన చిన్నమ్మ ఇంట్లో వారు కొంత కాలం తలదాచుకు న్నారు. విషయం తెలుసుకున్న యువతి బంధువులు వారిపై దాడికి యత్నించారు. దీంతో వారు అక్కడి నుంచి బయటపడి పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలోనే యువతి బంధువులు యువకుడిపై విచక్షణా రహితంగా దాడి చేశారు. యువకుడిపై పిడిగుద్దులతో దాడి చేసి యువతిని లాక్కెళ్లే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులు యువతి బంధువులను అడ్డుకొని పలువురిపై హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. ఆ తరువాత ప్రమ జంటకు పోలీసులు ఆశ్రయం కల్పించారు. నితీషను పోలీస్ స్టేషన్ లోకి తీసుకెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చారు. తను తన భర్తతోనే ఉంటానని పోలీసులకు నితీష తేల్చి చెప్పింది. దీంతో పోలీసులు నితీష తల్లిదండ్రులను, బంధువులను అక్కడి నుంచి పంపించేశారు.



## చింతూరులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**పొలిటికల్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్,05:**
నవ మహోత్సవం కార్యక్రమంలో భాగముగా అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలంలోని అటవీ శాఖ ఆధ్వర్యంలో భౌగోళిక ప్లాస్టిక్ కాలుష్యంనకు ముగింపు పలుకుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా మొక్కలు నాటాలని అప్పుడే పర్యావరణాన్ని కాపాడేవారము అవుతామని పర్యావరణన్ని ఎంత సురక్షితంగా కాపాడుకుంటే ప్రతి ఒక జీవికి మొక్కల ద్వారా ఆక్సిజన్ అందుతుందని అలాగే వాతావరణ వర్షా సూచనకు కార్బన్డయాక్సైడ్ నివారణక ఉపయోగపడుతుందినీ తెలిపారు అలాగే నూతన వధూవరులతో మొక్కలు నాటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జెడ్పిటిసి గుజ్జా విజయబాబు,కూనవరం సర్పంచ్ మల్లంపల్లి హేమంత్, డిఎఫ్ఓ కుమారి, ఎం.భవిత. సబ్ డిఎఫ్ఓ కెవిఎస్ రాఘవరావు రేంజర్ కరుణాకర్,డిఆర్ఓ అనిల్ కుమార్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బంది అలాగే ఎన్ఆర్జిఈఎస్ ఏపీవో శ్రీకాంత్ మరియు జగ్గవరం గ్రామ పంచాయితీ సర్పంచ్ కారం పార్వతి, గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# మంత్రి తుమ్మల కృషితో...
# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు దేశ స్థాయిలో ఖ్యాతి

- **కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు**
- **మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ కు కేబినేట్ ఆమోదం**
- **ముఖ్యమంత్రి రేవంత్ కు మంత్రి తుమ్మల ధన్యవాదాలు**
- **ప్రపంచ స్థాయిలో మారుమోగునున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖ్యాతి**
- **ఆనందోత్సవాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు**

**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,05:** భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేస్తూ తెలంగాణ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కాంగ్రెస్ సర్కారు మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీగా మార్చింది. ఇపుడు మరో ముందడుగు వేసి యూనివర్సిటీకి , ప్రముఖ ఆర్థిక వేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరును ఖరారు చేసింది. క్యాబినెట్ నిర్ణయం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు మంత్రిమండలి సభ్యులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహజ వనరులు, మినరల్స్ ఉన్న భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం కు భారత ప్రధాని పేరు నామకరణం చేయడంతో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించునుంది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.

**300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం....**
సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపు దిద్దుకుంది. అత్యున్నత ప్రమాణాలతో వేలాది మందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారింది. ప్రస్తుతం ఈ మైనింగ్ కళాశాల మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందడంతో వేలాది మంది యువ శాస్త్రవేత్తల ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేయనున్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషించనుంది. ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులను అమలుతో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉంది. ప్రపంచంలోనే ఇలాంటి విశ్వవిద్యాలయం ఒక అమెరికాలో మాత్రమే ఉన్నది. యూనివర్సిటీలో అందించనున్న కోర్సులు యూజీ (బీఎస్సీ) ప్రోగ్రాంలో జియాలజీ, ఎన్వర్మెంటల్ సైన్స్, జియో ఫిజిక్స్, జియో కెమిస్ట్రీ, పీజీ (ఎమ్మెస్సీ) ప్రోగ్రాంలో జియాలజీ, ఎన్విరాన్మెంటల్ సైన్స్, జియో ఫిజిక్స్, జియోకెమిస్ట్రీ, పీహెచ్డీ ప్రోగ్రాంలో యుజిసి నిబంధనల ప్రకారం కోర్సులను అందించడంతో పాటు ఇప్పటికే బి.టెక్ ప్రోగ్రాంలో ఉన్న మైనింగ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లలో ప్రతి కోర్సులో 60 సీట్ల చొప్పున మొత్తం 780 సీట్లతో విద్యనందించడం జరుగుతుంది.

**మంత్రి తుమ్మల కృషి....**
మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడంలో మంత్రి తుమ్మల కృషి అపారం. అలాగే మన్మోహన్ సింగ్ పేరు నామకరణం చేయడం పట్ల మంత్రి తుమ్మల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అపర చాణిక్యుడిగా...అభివృద్ధి ప్రధాతగా, విజన్ కలిగిన నేతగా జిల్లాలో మంత్రి తుమ్మలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేయడం ఆయన నైజం. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేక వ్యవహార శైలి కలిగిన మంత్రి తుమ్మల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి ప్రధాతగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు ఆయన శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చడంలో కీలక భూమిక పోషించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుకు ముఖ్యమంత్రిని ఒప్పించి కృతకృత్యులయ్యారు.

**యువతకు ఉద్యోగం...**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ పట్టనుంది. మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా మంజూరు చేయడంతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. వేలాదిమంది విద్యార్థుల ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారుచేసే అవకాశాలు ఉన్నాయి. ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి రానున్నాయి.



**దేశ స్థాయిలో ఖ్యాతి...**
భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విద్యాలయానికి అన్ని వనరులు అవకాశాలతో పాటు దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించనుంది. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరును ఖరారు చేయడంతో ప్రపంచవ్యాప్తంగా భద్రాద్రి కొత్తగూడెం పేరు మారు మ్రోగనుంది. కొత్తగూడెంలో బొగ్గుతో పాటు అన్ని సహజ వనరులు ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో ఖనిజనిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరుంది. ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అన్ని అనుకూల వసతులు ఈ జిల్లాలో ఉన్నాయి. నేషనల్ హైవేకి సమీపంలో 300 ఎకరాల్లో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. ఈ విశ్వవిద్యాలయానికి సమీపంలో మినీ స్టిల్ ప్లాంట్, నవభారత్ లిమిటెడ్ , ఫెరో ఎల్లాయి, ఫెర్రో మెగ్నీషియం, విద్యుత్ ప్లాంట్ ఉన్నాయి. విద్యుత్ ప్లాంట్లు కూడా మరో 300 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతానికి సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డ్, హెవీ వాటర్ ప్లాంట్ ఉన్నాయి. ఈ ప్రాంతానికి 20 కిలోమీటర్ల దూరంలో విమానాశ్రయాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో ఈ కల నెరవేరనుంది. రోడ్డు మరియు రైలు రవాణా మార్గాలు ఈ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్నాయి. 35 కిలోమీటర్ల దూరంలో గోదావరి నది ప్రవహిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఉండవు.

## పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి

**పొలిటికల్ పవర్ న్యూస్ నైన్ టివి తెలంగాణ స్టేట్ బ్యూరో కుషనపెల్లి సతీష్ :**
**జూన్ 5 పొలిటికల్ పవర్:**




లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ ను మంచిర్యాల డిసిపి భాస్కర్ ఆకస్మికంగా పరిశీలించారు. స్టేషన్లో పలు రికార్డులతో పాటు పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా డిసిపి సర్ మాట్లాడుతూ పిటిషన్లను పెండింగ్ లో పెట్టకూడదని,పని నిమిత్తం స్టేషన్ కు వచ్చిన సదర్శకులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. డిసిపి వెంట సిఐ రమణమూర్తి ఉన్నారు.

# నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా నా భాద్యత : ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట పొలిటికల్ పవర్ న్యూస్ (ఆర్సి కారం వెంకటేష్) జూన్ 6:** నియోజకవర్గం దమ్మపేట అశ్వారావుపేట ములకలపల్లి చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మానవతా దృక్పథంతో ముందడుగు వేస్తున్నారు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో అనారోగ్యంతో ప్రయివేట్ ఆసుపత్రులలో ట్రీట్మెంట్ పొందిన వారు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం ఆర్ ఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోగ ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేయించి హైదరాబాద్ ముఖ్యమంత్రి సహాయనిధి విభాగంలో 245 అప్లికేషన్లను స్వయంగా అధికారులకు అందజేశారు సంబంధిత బాధితులకు వీలైనంత త్వరగా సహాయం అందించాల్సిందిగా అధికారులను కోరారు పేద ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉండడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# వనం -మనం -మన గ్రామాలలో ప్రతి ఒకరు మొక్కలు నాట్టాలి అది మనందరి భాద్యత

**- చిడుమూరు సర్పంచ్ కాక అరుణకుమారి**

**పొలిటికల్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్,05:**
అల్లూరి సీతారామరాజు జిల్లా
చింతూరు మండలం చిడుమూరు గ్రామపంచాయతీలో గురువారం పంచాయతీ ఆవరణలో చిడుమూరు పంచాయతీ సర్పంచ్ కాక అరుణకుమారి ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరంకార్యక్రమానికి ముందు ప్రతిజ్ఞ చేసి మొక్క నాటడం జరిగింది. అలాగే ఈరోజు కార్యక్రమమును ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ ఒక మొక్కను నాటితే స్వచ్ఛమైన ఆరోగ్యం ఆక్సిజన్ సమతుల్యత కాపాడుతూ మానవజాతికి ఉపయోగపడుతుంది. అలాగే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని వివరించారు, ప్రతి ఒక్కరు వనరులను కాపాడాలని తాద్వారా ఆ వనరులను పెంచి ప్రకృతిని కాపాడాలని మాట్లాడటం జరిగింది. చిడుమూరు పంచాయతీ సెక్రెటరీ మాట్లాడుతూ రాబోయే బావితరానభవిష్యత్తులో వనరులు వన్యప్రాణులను కాపాడాలంటూ ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటండి మన ప్రకృతిని మనమే కాపాడాలని, మనకి బ్రతుకు నిచ్చేది



మనకి నీడని ఇచ్చేది మనకి గాలి ఇచ్చేది చెట్టే అని అన్నారు, అలాగే జీవకోటిని కాపాడేది చెట్టు కనీసం ఒక్క మొక్క నాటి నాటిన మొక్క చెట్టుగా మారేవరకు పెంచి చెట్టును కాపాడితే అది మనని కాపాడుతుంది. రాబోయే తరానికి జీవ వాయువు అవుతుందని ఆయన వివరించారు. ఈనాటి కార్యక్రమానికి చిడుమూరు పంచాయతీ సెక్రెటరీ సోడే అభిలాష్ , పంచాయితీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కొర్స రాంబాబు, పంచాయతీ వెల్ఫేర్ అసిస్టెంట్ సోడే కమలాక్షి, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్, పరిశుభ్రత కార్మికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**పొలిటికల్ పవర్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్నాడు జిల్లా గురజాల కోర్టు ఆవరణలో అవగాహన సదస్సు ను మండల న్యాయ సేవా కమిటీ గురజాల మరియు బార్ అసోసియేషన్ గురజాల వారు సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ మరియు పదవ అదనపు జిల్లా జడ్జి శ్రీమతి జి ప్రియదర్శిని గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు ప్రతి ఒక్కరూ పర్యావరణ సమతుల్యం కోసం చెట్లు నాటడం మరియు వాటిని సంరక్షిస్తూ కాలుష్యాన్ని నివారించడం కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి పి అలేఖ్య, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ కోటా శ్రీనివాసరావు మరియు అసోసియేషన్ సభ్యులు మందపాటి శ్రీనివాసరెడ్డి శానంపూడి వెంకటేశ్వరరెడ్డి యతిరాజు వెంకటేశ్వర్లు ఎం ఎల్ నాగరపమ్మ బి ఎన్ వి హనుమంతరావు డి వి రాధా కృష్ణమూర్తి కలివెల ప్రభుదాసు దుగ్గరాజు అనంతరామయ్య దాసరి చిరంజీవి శరత్ బాబు షేక్ జానీ భాషా కనకం ఆదినారాయణ ఆచంట శ్రీనివాసరావు జక్కా చెన్న కేశవరావు పఠాన్ హుస్సేన్ ఖాన్ డి లింగరాజు ఎం ప్రసాదరావు కావూరి రామకృష్ణ చీతీరాల కోటేశ్వరరావు కత్తి చలమరాజు కర్రా చిన కోటేశ్వరరావు చాగంటి సురేష్ వై నరసింహారెడ్డి దార్ల కిరణదాస్ పేరుపోగు సురేష్ చల్లా తిరుమలేశ్వరావు షేక్ సైదా వలి కె మణిదీప్ జక్కా అనిల్ నాగలక్ష్మి నాగూర్ మస్తాన్ రజాక్ మణికంఠ అనిల్ ముంద్ర రామారావుమరియు కోర్టు సిబ్బంది లోక్ అదాలత్ సిబ్బంది న్యాయవాది గుమస్తాలు పాల్గొని కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు అనంతరం కోర్టు ఆవరణ నుండి బ్రహ్మనాయుడు బొమ్మ వరకు ప్లాస్టిక్



వినియోగాన్ని నిషేధించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారుఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రజలు తదితరులుపాల్గొన్నారు

# శాంతి భద్రతల పరిరక్షణయే పోలీస్ శాఖ ప్రధాన ద్యేయం

**- జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐపిఎస్**

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్**
**జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,06 :**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా నూతన ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐపీఎస్ తెలియజేసారు.

**ఎస్పీ గారి వివరాలు:**
హైదరాబాద్, సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి గా పనిచేసిన పాటిల్ కాంతిలాల్ ఐపీఎస్ గురువారం రోజున కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. 2020 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన కాంతిలాల్ గారు 2018 లో యూ.పి.ఎస్.సి సర్వీస్ ద్వార ఎంపికై భద్రాద్రి కొత్తగూడెం ఎఎస్పీ గా 2022 లో పనిచేసి, 2023 జనవరి నుండి 2024 జులై వరకు నిర్మల్ జిల్లా భైంసా ఎఎస్పీ గా, 2024 జులై నుండి హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి గా విధులు నిర్వర్తించి,గురువారం రోజున కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు.
ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉంటుందని,పౌరుల రక్షణ పోలీసుల ప్రధాన లక్ష్యం అని అన్నారు. సామాన్యుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందనీ, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలు, అసాంఘిక కార్యకలాపాలు చేసే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకోని వ్యక్తిగత, మతపర దూషణలకు పాల్పడితే చర్యలు



తప్పవని, ఎవరైనా సామన్య ప్రజలను, ఎవరైన వ్యక్తిగతంగా చేసుకోని సామాజిక మాధ్యమాల ద్వారా చెడు ప్రచారం చేసిన,వ్యాక్యలు చేసిన వారిపై చర్యలు తప్పవని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా,విద్వేషాలను రెచ్చగోట్టేవారిని పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలియజేసారు.

# భూమినిఅప్పగించకపోతే నిరాహారదీక్ష చేపడతాం

**- రామన్నగూడెం ఆదివాసీ రైతులు**

**పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వరావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ భాష జూన్05**
అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గ్రామ రెవిన్యూ సర్వే నెంబర్ 30,36,39 లలో భూ సమస్య పైన జిల్లా కలెక్టర్ మరియు 2011 లో హై కోర్టు ఇచ్చిన ఆర్డర్స్ ప్రకారం ఈనెల 08 వ తేది లోపు జాయింట్ సర్వే నిర్వహించి.పంచనామా చేసి ఆ భూములను అప్పగించాలి. లేకపోతే ఈనెల 09 వ తేదీ నుండి అశ్వారావుపేట తహసీల్దార్ కార్యాలయం దగ్గర మరియు అశ్వారావుపేట అటవీ శాఖ రెంజర్ కార్యాలయం దగ్గర రామన్నగూడెం ఆదివాసీ రైతులు నిరవధిక నిరాహార దీక్షలను చేయటం జరుగుతుంది అని ఆదివాసిరైతులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మడకం నాగేశ్వరరావు, మడకం స్వరూప, మొడియం రమాదేవి, కోర్స శ్రీను, కోర్స వెంకన్నబాబు, మాడి రాజు, మాడి సుమలత తదితరులు పాల్గొన్నారు.



# చెట్లు ప్రగతికి మెట్లు : ఎస్ఐ రామకృష్ణ

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్**
**జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,06:**
ఉద్యమ కెరటం సిర్పూర్ యు మండల కేంద్రంలోని రక్షకభట నిలయంలో ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో హరితవనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 450 మొక్కలను నాటినట్లుగా ఆయన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం అని పురస్కరించుకొని ఉన్నతాధికారుల ఆదేశాలతో అడిషనల్ ఎస్పి చిత్తరంజన్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నట్లు తెలిపారు. పెరుగుతున్న కాలుష్యం నివారణ చేయాలంటే ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని సూచించారు. చెట్లు మానవ మనుగడకు ఎంతో ముఖ్యమైనవని అన్నారు. ప్రగతికి మెట్లుగా నిలిచే చెట్లను ప్రతి ఒక్కరు నాటి పెంచాలన్నారు. అదేవిధంగా కాలుష్య నివారణ కొరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. ప్లాస్టిక్ మరియు వాహనాల ద్వారా వచ్చే కాలుష్యంతో ప్రజలు తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. ఒక దశలో వీటితో క్యాన్సర్ వచ్చే ప్రమాదాలు కూడా ఉన్నాయని పలు అధ్యయనాలు తెలిపాయని అన్నారు. ప్రజలు ప్లాస్టిక్తో మరియు




ఎక్కువ పొగసిమే వాహనాలతో దూరంగా ఉండాలని సూచించారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఉపాధి హామీ ద్వారా ఏర్పాటు చేసిన నర్సరీ మొక్కలను ప్రతి ఇంట్లో పెరటిలో పంట పొలాల గట్లపై రోడ్డుకు ఇరువైపులా విరివిగా పెంచాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం



**(పొలిటికల్ పవర్) జహీరాబాద్,జూన్ 05:**
ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నింటిని నేరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని మొగుడంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మక్సుధ్ హైమద్ అన్నారు.గురువారం మండలంలోని పలు వార్డులో స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇంటికి ముగ్గుపోసి,ప్రొసిడింగ్‌లు అందజేశారు. ప్రతి ఒక్కరికి ఇంటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ పథకం లక్ష్యం.అందుకోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మారుతి, హౌసింగ్ కార్పొరేషన్ ఏఈ నిహారిక రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొంగల్ కిష్టన్న,ఆలూరు కిష్టన్న,విష్ణు,రాజు, ఖాన్ సాబ్, లాలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న ఆదర్శ యూత్



**పొలిటికల్ పవర్ న్యూస్ నైన్ టీవీ తెలంగాణ స్టేట్ బ్యూరో కుషనపెల్లి సతీష్**
**జూన్ 5 తారీకు పొలిటికల్ పవర్ న్యూస్ నైన్ టీవీ :**
ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో చందరం గ్రామనికి చెందిన కోడి జుట్టు శ్రీను అర్యోగం బాగా లేదు అని తెలిసి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం 2000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆదర్శ యూత్ గౌవురవ అధ్యక్షులు అయిల్ల సతీష్ అధ్యక్షులు దర్శనాల జనార్దన్ యూత్ సభ్యులు వంశీ రవి తేజ ప్రవీణ్ భాను రంజిత్ వంశీ గణేష్ అక్షయ్ దినేష్ సిద్దు నవీన్ గితేష్, సంతు పున్ని అఖిల్, శ్రీధర్, రాకేష్, వెంకటేష్, జీవన్, ఆశీష్, అభి, లక్కీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్**
**జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,06:**
కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ లోని అటవీశాఖ డివిజనల్ కార్యాలయంలో నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిర్పూర్ నియోజవర్గ శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు మరియు కొమురం భీం జిల్లా అటవీ శాఖ అధికారి (డి. ఎఫ్.ఓ) మరియు కాగజ్ నగర్ ఎఫ్.డి. ఓ మరియు కాగజ్ నగర్ డివిజన్ సిబ్బంది



అందరూ కలిసి చెట్లను నాటి పర్యావరణ దినోత్సవ వేడుకలను జరిపారు అనంతరం వారు మాట్లాడుతూ. ప్రజలందరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా ముఖ్యంగా ఒకే సారి వాడి పడేసేటువంటి వస్తువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి అన్నారు. అలాగే ప్రతి ఒక్క పౌరుడు పర్యావరణాన్ని కాపాడే దిశగా ముందుకు నడుస్తూ వారి వారి ఇంటి ఆవరణలో మరియు గ్రామ పరిసరాల్లో చెట్లను నాటుతూ చెట్లను పెంపొందించేలా ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు..





**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్**
**జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,06:**
రెబ్బెన మండలంలోని రెబ్బెన,ఇంద్రనగర్ గ్రామపంచాయితీలలో కాంగ్రెస్ ప్రభుత్వం మార్క్ ఇందిరమ్మ ఇళ్లు. పుంజుమెర గూడ చెందిన గుర్లే జమున,ఇంద్రనగర్కు చెందిన నల్లి బుజ్జక్క ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ పార్టీ కుమురం భీం జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు గురువారం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు & ఆర్టీఏ మెంబర్ లావుడ్య రమేష్, ఎంపిడిఓ శంకరమ్మ, హౌసింగ్ ఎ ఇ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గం దేవాజి, కాంగ్రెస్ నాయకులు గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మోడెం సుదర్శన్ గౌడ్,చిరంజీవి గౌడ్, మడ్డి శ్రీనివాస్, వనమాల మురళీ, పాల్గొన్నారు.